# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు


తెలంగాణ సోమవారం, 10 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 214 పేజీలు 06 వెల : 6/-


# చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా



**ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో గెలుపు..**
**రోహిత్ శర్మ, శ్రేయస్ మెరుపులు**

దుబాయ్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చరిత్ర సృష్టించింది. అత్యధిక సార్లు ఈ టైటిల్‌ను సాధించిన జట్టుగా నిలిచింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. సవాల్‌తో కూడిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా.. రోహిత్ శర్మ (76) అర్ధ సెంచరీతో చెలరేగాడు. మిడిల్‌లో శ్రేయస్ అయ్యర్ (48, 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టగా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్, 33 బంతుల్లో 1 ఫోర్లు, 1 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (29, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించటంతో మరో 6 బంతులు ఉండగానే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45) మాయ చేయగా న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251/7 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63, 101 బంతుల్లో 3 ఫోర్లు), మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్, 40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో మెరిశారు. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిన కివీస్‌కు అంతిమ పోరులోనూ భంగపాటు తప్పలేదు. 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్‌పై రోహిత్‌సేన దుబారులో ప్రతీకారం తీర్చుకుంది. మిగతా 6లో..





# బయటపడిన మృతదేహం

- ఇంజనీర్ గురుప్రీత్ సింగ్‌దిగా గుర్తింపు
- మిగిలినవారి కోసం అన్వేషణ
- టీబీఎం తొలగిస్తే పైకప్పు కూలే అవకాశం
- సాంకేతికంగా ముందుకెళుతున్న రెస్క్యూ టీమ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రాత్రి పగలు తేడా లేకుండా వేలాదిమంది రెస్క్యూ టీమ్ సభ్యుల సమిష్టి కృషి ఫలితంగా ఒకరి మృతదేహం లభ్యమయింది. కేరళ నుంచి రప్పించిన కడావర్ డాగ్స్, ఎన్‌డీఆర్ఎఫ్ ఆర్మీ నేవీ బృందాల సమిష్టి కృషితో ఆదివారం సాయంత్రానికి ఒక మృతదేహం లభించగా.. ఇంజనీర్ గురుప్రీత్ సింగ్‌గా కార్మికులు గుర్తించారు. ఈ మృతదేహం పక్కనే మరికొంతమంది కార్మికుల మృతదేహాలు ఉండొచ్చనే అభిప్రాయంతో తవ్వకాలను ముమ్మరం చేశారు. 16 రోజుల క్రితం ప్రమాదానికి గురైె ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8మంది కార్మికుల ఆచూకీ కోసం 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలు అధికారుల పర్యవేక్షణలో షిఫ్టులుగా టన్నెల్‌లోకి వెళ్లి సహాయక చర్యలు చేపడుతున్నారు. కాగా, సొరంగంలో కార్మికులు శవాలుగా బయటకు వస్తుండటంతో కార్మికుల కుటుంబాలు గొల్లుమంటున్నాయి. సొరంగంలో చిక్కుకున్న కార్మికులంతా ఎల్లప్పుడూ కలిసి ఉండే వారిని, చనిపోయే ముందు సైతం కలిసి చనిపోయారని కార్మికులు కన్నీరు మున్నీరవుతు న్నారు. ఒక మృతదేహాన్ని వెలికితీయడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ -1లో జరిగిన ప్రమాదకర సంఘటన సహాయక చర్యలను రాష్ట్రప్రభుత్వం ముమ్మరం చేసింది. రాష్ట్ర విపత్తు నిర్వాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ నేతృత్వంలో రక్షణ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఆదివారంతో ఎస్ఎల్‌బీసీ సంఘటన జరిగి 15 రోజులు దాటి 16వ రోజుకు చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీలు వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ సంస్థ జయప్రకాష్ ప్రతినిధి ప్రవీణ్ సింగ్.. టన్నెల్ వద్ద పరిస్థితులపై మరోసారి సమీక్షించారు. ఆదివారం కేరళ నుంచి వచ్చిన బెల్జియం నెలోనాయిస్ జాతికి చెందిన రెండ కుక్కలు మాయ, మర్పిని పంపించారు. వాటితో పాటు ఉదయం 157 మంది కార్మికులు, సాంకేతిక నిపుణులు రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లారు. ఇంజనీర్ గురుప్రీత్ సింగ్.. రాబిన్ ఇండియా ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. టీబీఎంపై మట్టిపడి శకలాల కింద ఇంజనీర్ ఇరుక్కొని చనిపోయారు. ఆయన మృతదేహాన్ని చేతికున్న కడియంతో గుర్తించారు. మిగతా 6లో..

# బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర

**42 శాతం రిజర్వేషన్లను ఆదిలోనే అడ్డుకునే ప్రయత్నాలు : అఖిలభారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్**

- బీసీ సమాజం తిప్పికొట్టాలి
- కులగణనతో మోడీ మెడపై కత్తి వేలాడుతుందనే బీజేపీ, బీఆర్ఎస్ గగ్గోలు
- అందుకే లెక్కలు తప్పంటున్నారు
- ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్రలు జరుగుతున్నాయనీ, వీటిని బీసీ సమాజం తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ పిలుపు మేరకు రాష్ట్రంలో కులగణన నిర్వహించి, అసెంబ్లీలో తీర్మానం చేశామనీ, దీనితో ప్రధాని నరేంద్రమోడీ మెడపై కత్తి వేలాడుతున్నదని గమనించి, బీజేపీ, బీఆర్ఎస్ గగ్గోలు పెడుతున్నాయని చెప్పారు. అందుకు ఆ రెండు పార్టీలు కులగణన లెక్కలు తప్పు అని ప్రచారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు లెక్కల్లో రాష్ట్రంలో ఉన్నత కులాలు 21 శాతం ఉన్నాయని పేర్కొన్నారనీ, తమ సర్వేలో అగ్రవర్ణాలు కేవలం 15.28 శాతం మంది మాత్రమే ఉన్నారని నిర్ధారణ అయ్యిందని వివరించారు. అఖిల భారత పద్మశాలి మహాసభ ఆధ్వర్యంలో ఆదివారంనాడిక్కడి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కులగణన చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సభను నిర్వహించారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆత్మగౌరవం, త్యాగంలో పద్మశాలీలు ముందుంటారనీ, దానికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీనే నిదర్శనమని చెప్పారు. తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అనీ, అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం కనీసం నివాళులు కూడా అర్పించకుండా అవమానించిందని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర అనీ, ఆయన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేస్తే, కేసీఆర్ ధృతరాష్ట్ర కౌగిలితో ఆయన్ని ఖతం చేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసుకొని, దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామనీ, ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా ఆయన పేరే పెడతామని ప్రకటించారు. ఆ బాధ్యతను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు అప్పగిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రూ.600 కోట్ల విలువైన ఒక కోటి 30 లక్షల చీరల ఆర్డర్‌ను నేతన్నలకు ఇచ్చి చేనేత రంగాన్ని ఆదుకుంటున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఇక్కడి పద్మశాలీలు కీలకపాత్ర పోషిస్తున్నారనీ, షోలాపూర్‌లో నిర్మించే మార్కండేయ భవనానికి రూ.కోటి నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. పద్మశాలీయులకు ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత మగ్గంపై సీఎం రేవంత్‌రెడ్డి వస్త్రాన్ని నేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిగతా 6లో..

# సమష్టిగా సింగరేణి ఉన్నతికి కృషి చేద్దాం

5లో..



# అభ్యర్థులు ఖరారు

**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన**



- ఎంఎల్ఏ కోటా ఎంఎల్‌సి అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్
- కాంగ్రెస్ ప్రకటన అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం
- బిఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్, సిపిఐ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం యాదవ్
- నేడు నామినేషన్ల దాఖలు నల్లగొండ జిల్లాకు నాలుగు ఎంఎల్‌సిలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సింది. మిగతా 6లో..

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వేగం పెంచాలి

**మూడ్రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక: మంత్రి పొంగులేటి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వేగం పెంచాలని, కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. అక్రమాలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని, రెండు, మూడ్రోజుల్లో ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం.నరేందర్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కలెక్టర్లకు సందేహాలుంటే నేరుగా తనను సంప్రదించాలని, పథకం అమల్లో మాత్రం కాలయాపన చేయకూడదన్నారు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక ఎమ్మెల్యే అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని, కలెక్టర్లే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కూడా లబ్ధిదారులను ఎంపిక పూర్తిచేయాలని, అసంపూర్తిగా ఉన్న ఇళ్లను కాంట్రాక్టర్లు పూర్తిచేయకపోతే లబ్ధి దారులే పూర్తిచేసుకునేలా మిగతా 6లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-03-2025


## సమస్యను పరిష్కరించిన గ్రామ కార్యదర్శి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచలో గడివి సెంటర్‌లో ఉన్న బోర్ పని చేయక పోవడంతో చాలామంది ఇబ్బంది పడుతున్నారని సిపిఎం గ్రామ కార్యదర్శి రౌతు అప్పారావు టైమ్స్ ఆఫ్ వార్త గ్రూప్ ద్వారా గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి దృష్టికి తీసుకుని వెళ్ళినాడు .వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి బి చిరంజీవివ్యక్తిగతంగా ఆర్థిక భారాన్ని కూడా భరించి వెంటనే బోర్లు మరమత్ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## అగ్గి రాముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### టిఆర్ఎస్ పార్టీ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తుపాకుల అగ్గి రాముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. చిన్నమండవ గ్రామంలో ఇటీవల మరణించిన తుపాకుల అగ్గి రాములు కుటుంబాన్ని పరామర్శించిన చింతకాని మండల టిఆర్ఎస్ నాయకులు జిల్లా రైతుబంధు నాయకులు మంకెన్న రమేష్,వైస్ ఎంపీపీ చింతకాని గురిజాల హనుమంతరావు,నాగలవంచ పి ఎస్ సి డైరెక్టర్ వంకాయలపాటి వెంకట లచ్చయ్య,చిన్న మండవ బి ఆర్ ఎస్ నాయకులు పర్సు గాని ఏడుకొండలు,కందిమల్ల శీను మరీదు లక్ష్మీనారాయణ,మాజీ ఎంపిటిసి సోంపోగు బాబు,దారెల్లి నాగరాజు,కాశి మల్ల ఫ్రాన్సిస్,పరస బసవయ్య, బండి నాగయ్య పాల్గొన్నారు.

## సమాజానికి స్ఫూర్తిదాయకమైన సినిమా చావా

### బీజేపీ మండల అధ్యక్షులుకొండా గోపి.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం వినోద థియేటర్లో లో ప్రదర్శించినటు వంటి చావా చిత్రాన్ని చింతకాని మండలం భారతీయ జనతా పార్టీ నాయకులతో చిత్రాన్ని వీక్షించడం జరిగింది.ఈ చిత్రంలో శివాజీ మహారాజ్ తనయుడు సంభాజీ మహారాజ్ ఆనాడు మొగలాయులపై చేసినటువంటి పోరాటాన్ని కన్నులకు కట్టినట్లుగా చిత్రీకరించి నేటి యువతకు స్ఫూర్తినిచ్చారు.హిందూ మత స్వరాజ్య స్థాపన దేశ భక్తి ప్రేరేపితమైన సినిమాను ప్రతి పౌరుడు తప్పకుండా వీక్షించాలని విజ్ఞప్తి చేశారు.నేటి తరుణంలో విభిన్న సినిమాలు వస్తున్న సమయంలో ఈ చావా'సినిమా రావడం గర్వంగా ఉందన్నారు. సమాజానికి ఇంతటి స్ఫూర్తిదాయకమైన ఈ సినిమాను తీసిన చిత్ర బృందానికి నిర్మాతలకు నటీనటులు అందరకు కూడా ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తూ మరొక్కసారి ప్రతి పౌరుడు కూడా ఈ చిత్రాన్ని చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ చిత్రాన్ని వీక్షించిన వారిలో బీజేపీ కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ అప్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సంస్థాన్ నారాయణపురం మండలం 2000-2001 బ్యాచ్ సంవత్సరానికి సంబంధించిన తోటి స్నేహితురాలు సునీత గారి భర్త అకాల మరణం.వారిని పరామర్శించి 57,600 రూపాయలు అందించడం జరిగింది వారు రమణ మహేశ్వరి జయ కిషోర్ రాజు మురళి బాలరాజు కిరణ్ బాలకృష్ణ మహేష్

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీ ఎస్ నిధులనుండి 6 ఆరు లక్షల రూపాయలతో సిసి రోడ్డులో పనులను పల్లగట్టు తండాలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పల్లగట్టు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భిక్షునాయక్ నాయక్,వార్డు మెంబర్ ధర్మ, దేవా, గోవర్ధన్, చినవశీయ, సీతారాం,తండా పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# 'రాయల రవన్న' నిజాయితీకి మారు పేరు

### న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి సుదీర్ఘ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నీలం రామచంద్రయ్య భవన్ లో న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సభకు ముఖ్యతిథిగా వచ్చిన సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తాను చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని, తాను చివరి వరకు అవినీతికి దూరం ఉంటూ నిజాయితీకి మారు పేరుగా రాయల రవన్న ఉన్నాడన్నారు. సమాజంలో దోపిడీ, పీడన, అణిచి వేతలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు మళ్లించాడని కొనియాడారు. గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిజనులకు, దళిత బహుజనలకు అండగా పార్టీని నిలబెట్టడంలో రవన్న ముందు వరుసలో ఉన్నారన్నారు. నేడు కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ లకు దారాదత్తం చేస్తుందని అన్నారు, దేశభక్తి ముసుగులో దేశ సంపదను కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు కట్టబెడుతూ, ప్రజల, కార్మికుల, రైతుల హక్కులు, వారికి దక్కాల్సిన వనరులు దక్కకుండా మతం అనే మత్తులో కనీస వేతనాలు అడగకుండా, ప్రజలు ప్రశ్నించకుండా దోచిపెడుతున్నారన్నారు. మరో వక్త జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య హాజరై మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి తీసుకు వచ్చిన నాలుగు చట్టాలను రైతాంగ సుదీర్ఘమైన పోరాటం ద్వారా తిప్పికొట్టిన సందర్భంలో ప్రధాని చెంపలు వేసుకుని మళ్ళీ ఇప్పుడు లోపాయి కారిగా, చాపకింద నీరులా వ్యవసాయ రంగంలో కార్పొరేట్ లను చొప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా హక్కులను కూనీ చేస్తూ కార్పొరేట్ అనుకూల చట్టాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నయవంచనకు గురిచేసిందని దుయ్యబట్టారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న అందించిన స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నగర కార్యదర్శి నీలం సాయి బాబా, శివ కుమార్, అరుణ, లక్ష్మీ, అగ్గు చిన్నయ్య, డి. సాయిరెడ్డి, జి. రమేష్, గోపాల్, రాధ, సంజన, జె. రమేష్, సాయిలు, మల్లేష్, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సహ చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్,సిఐ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులను ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా తెలుగు యువత ఇంచార్జ్ ఎతొండా రాజేందర్ ఆదివారం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.డివిజన్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ లలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ల యొక్క పరిధి బోర్డులను,ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేయాలన్నారు. రహదారుల పై ప్రమాదాలు జరిగిన సమయంలో ఫిర్యాదు చేయాలంటే ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో పనిచేయని సీసీ కెమెరాలను మరమత్తులు చేయించాలని కోరారు. పట్టణంలో రహదారులు ఇరుకుగా ఉండడంతో భారీ వాహనాల వలన ట్రాఫిక్ జామ్ అవడంతో పాటు పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించకుండా బైపాస్ మీదుగా మళ్ళించాలని కోరారు.



## అన్నార్థులకు కొండంత ధైర్యం ఆకలి అందరిదీ గ్రూప్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన నెమలికొండ వెంకటేశ్వర్లు అను ఒక నిరుపేదకు ఆకలి అందరిద గ్రూప్ సభ్యుల ద్వారా వారికి అవసరమైన రెండు నెలలకు సరిపడా నిత్య వసర వస్తువులు,దుస్తులు,దుప్పట్లు,టవల్లు ను స్థానిక గ్రామ పెద్దలు,గ్రూప్ సభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఆకలి అందరిదీ గ్రూప్ చేస్తున్న కార్యక్రమం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం జరిగింది. భవిష్యత్తులో మరింత మందికి ఇలాంటి సహాయ, సహకారాలు అందించాలని అభిలషించారు..తాము కూడా తమ శక్తి మేర గ్రూప్ కు అవసరమయిన సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు,గ్రూప్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లుబట్టి విక్రమార్క



### కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగిలిగొండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులు సిమెంట్ రోడ్ల వేయుటకు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లుబట్టి విక్రమార్క సిఫారసు మేరకు మా గ్రామానికి ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలుపుతూ యొక్క నిధులను సిసి రోడ్లు వేస్తున్నాం .ఇట్టి కార్యక్రమానికి చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు , జోనల్ ఇన్చార్జులు కూరపాటి కిషోర్ రావు , సట్ట.వెంకటేశ్వర్లు , చింతకాని పిఎసిఎస్ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి, నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శ్రీ జమ్ముల కృష్ణారెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేపూరు సత్యం ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణ మూర్తి ,జమ్ముల అశోక్ రెడ్డి ,పంది మురళీకృష్ణ ,పకీర్ సాబ్, మద్దిని లక్ష్మయ్య ,పంది వెంకటేశ్వర్లు, పంది కృష్ణయ్య, భాష , ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్ , సిపిఐ పార్టీ నుంచి ఏపూరి రవీంద్రబాబు, జమ్ముల జితేందర్ రెడ్డి, చాట్ల బాబు ,పదిమలవెంకట నరసయ్య పాల్గొన్నారు.

# సిరిసముందర్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ



### గ్రామ పెద్దలు అంబేద్కర్ సంఘ సభ్యులు డివిజన్ దళిత సంగం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం సిరిసముందర్ గ్రామంలో గ్రామపెద్దలు అంబేద్కర్ సంఘ సభ్యులు అల్ ఇండియా అంబేద్కర్ డివిజన్ సంగం నాయకులు ప్రవీణ్ పటేల్, రాజు పటేల్, హన్మాగౌడ్, గోవింద్ పటేల్, కౌర రాజు పటేల్, సుదీర్, బంగారు మైషయ్య, నేర్రె నర్సింలు, గైని రవి, మన్నె చిన్న సాయిలు, బేగరి సాయిలు, బార్ శ్రీనివాస్, సంతోష్ టీచర్ ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజచేశారు.సిరిసముందర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణభూమి పూజ చేయడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో బాన్స్ వాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రె నర్సిములు, రాష్ట్ర అల్ ఇండియా అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య, జుక్కల్ నియోజకవర్గం దళిత సంగం నాయకులు పరుశురాం, కామారెడ్డి జిల్లా అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ బేగరి సాయిలు, పాల్గొని గ్రామంలో ఏర్పాటు చేసే భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ గ్రామ పెద్దలు గ్రామస్తులఆధ్వర్యంలో భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషం గా ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య సంఘ లతో అన్నారు. అందరూ ఐక్యమత్యంగా ఉండి విజయవంతం చేసుకుందామని పిలుపునిచ్చారు. గ్రామంలోని అన్ని వర్గాల వారు సహకరించడం అభినందనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసముందర్ గ్రామ మాల కుల సంఘం పెద్దలు, బార్ శ్రీనివాస్, మచ్ కూరి సంతోష్, గైని సంతోష్, టీచర్ సాయిలు, గైని కాశీరాం, ఓంకార్, గైని రాములు, చిన్న పరమేష్, గైని శివయ్య, గైని గంగారాం, పైసల సాయిలు, బార్ వి నోద్, గుండె నాగభూషణం, మెత్రి సాయిలు, లక్ష్మణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-03-2025


# మొదటి ఎంపీ ఎన్నికల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానన్న అరవింద్

- ఇప్పటివరకు దాని గురించి మాట్లాడలేదు
- అభివృద్ధికి మారుపేరుగా ఉన్న సుదర్శన్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు అరవిందుకు లేదు
- నవోదయ పాఠశాల ఏర్పాటు అప్పటి ప్రధాని పివి నరసింహారావు హయాం లోనిదే
- దానికి సంబంధించిన విధివిధానాలు పై ఉన్నతాధికారులు, కలెక్టర్ నిర్ణయిస్తారు
- సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి పై చర్చకు మేము సిద్ధమే
- అహంకారపు మాటలు మాట్లాడితే అరవింద్ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమే
- విలేకరుల సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మొదటిసారి పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ షుగర్ ఫ్యాక్టరీని అడ్డుపెట్టుకొని గెలిచిన వెంటనే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానన్న అరవింద్ ఇప్పటివరకు దాని గురించి మాట్లాడనేలేదని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హాందన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నుడా చైర్మన్ కేశ వేణు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ గత వారం రోజులుగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, జవహర్ నవోదయ పాఠశాల విషయంలో అరవింద్ తెలుసుకోవాల్సింది గతంలో పీవీ నరసింహారావు మానవ వనరుల శాఖ మంత్రిగా, ప్రధానిగా ఉన్న సమయంలో దేశమంతటా నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆలోచనలో నిజామాబాద్ లో నిజాం సాగర్ వద్ద ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజాం సాగర్ వద్ద నవోదయ పాఠశాల ఏర్పాటు చేస్తే ప్రస్తుతం నూతనంగా రాష్ట్ర ఏర్పడిన తర్వాత నూతనంగా ఏర్పడిన 9 జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ముందుకు తీసుకురావడం జరిగిందని వివరించారు. నవోదయ పాఠశాలను ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత స్థలం కావాలి అనేది రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, అధికారులు, జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారు అనే ఇంకిత జ్ఞానం కూడా అరవింద్ కు లేదని, నవోదయ పాఠశాలను నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనే ఆలోచన మాత్రమే వచ్చింది కానీ ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ఇంకా నిర్ణయించలేదని తెలిపారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గంలో రావాలని కోరుకోవడం సహజమేనని, కానీ నవోదయ పాఠశాలకు అనువైన 30 నుంచి 35 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వాధికారులు, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని ఆయన అన్నారు. గతంలో ట్రిబుల్ ఐటీని కూడా బాసరలో ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి దాని ఫలితాలు ఏ విధంగా వచ్చాయో అందరికీ తెలుసన్నారు. అదే మాదిరిగా నవోదయ పాఠశాలను కూడా అన్ని పరిస్థితులను పరిశీలించి ఎక్కడ ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అరవింద్ మొదటిసారి పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడ్డప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి ఇప్పటివరకు దాని గురించి మాట్లాడడం లేదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు కలిసి నిజాం షుగర్ ఫ్యాక్టరీని పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా, అయిన తర్వాత శ్రీధర్ బాబు, ఐటీ మంత్రిగా జీవన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి సభ్యులుగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వానికి షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని చిత్తశుద్ధి ఉందన్నారు. అందులో భాగంగానే 400 కోట్ల బకాయిలు ఉన్న షుగర్ ఫ్యాక్టరీ బకాయిలను 200 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎక్కడ ఏర్పాటు చేయాలి అనేది ఉన్న స్థలంలోనా లేదా మరి ఎక్కడికైనా మార్చాలా అనేదానిపైన అధికారులు సమీక్షలు చేస్తున్నారని ఆయన అన్నారు. సుదర్శన్ రెడ్డికి మీ కుటుంబానికి ఎంతో సన్నిహితమైన సంబంధం ఉందని, నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీని, డిచ్పల్లిలో తెలంగాణ యూనివర్సిటీని తీసుకువచ్చింది సుదర్శన్ రెడ్డి అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నందిపేట్ లో 450 ఎకరాలు సెజ్ కు ఇస్తే అరవింద్ ఆరు సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యుడిగా ఒక్క ఇండస్ట్రీ అన్న తీసుకువచ్చి జిల్లాలో ఒక్క యువకుడికైనా ఉద్యోగం కల్పించావా అని ప్రశ్నించారు. జిల్లాలో మూడు రైల్వే ఫ్లైఓవర్లు 10 సంవత్సరాలుగా నత్తనడకన నడుస్తున్నాయని, అరవింద్ మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి పైన చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన సవాల్ చేశారు. అరవింద్ మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని, అహంకారపు మాటలు మాట్లాడితే కాలగర్భంలో కలిసిపోవడం జరుగుతుందని, ఎంపీగా జిల్లాలో ఒక నియోజకవర్గానికి కూడా నాలుగు లైన్ల రోడ్డు తీసుకురాలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర హైవే రోడ్డు, ముంబై హైవే రోడ్డు, సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డి వెళ్లే రోడ్డును తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల గురించి పట్టించుకోకుండా కేవలం పత్రికలలో కనబడాలని మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని మార్చే ఆలోచనలో బిజెపి పార్టీ ఉంటే ఎలాగైనా రోజు పేపర్ లో కనపడాలని అత్యుఉత్సాహంతో అరవింద్ కాంగ్రెస్ నాయకులపై అబద్ధపు వాదనలు చేస్తున్నాడని, ఇకపై వీటిని ఆపుకోకపోతే అరవింద్ కు బుద్ధి చెప్పే కార్యక్రమం చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమే కానీ ఒకసారి గెలవగానే అహంకారంతో మాట్లాడితే అది అరవింద్ అవివేకానికి నిదర్శనమని గుర్తు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీలో నాలుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి వస్తున్నాయని, పదవులు రావడం పోవడం అనేది సహజమని దానిని అరవింద్ గుర్తుంచుకోవాలని, మాట్లాడే ముందు వయసును దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని, అహంకారపు మాటలు మాట్లాడితే గ్రామ గ్రామాన తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, సాకినల శివ కుమార్, జగడం సుమన్,పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవసందర్భంగా08-03-2025న నాగులవంచ గడి సెంటర్ లో ఐద్వా ఆద్వర్యం లో మహిళా సదస్సు నిర్వహించారు.ఈసభకు కంభం పద్మ,( ఐద్వా మండల అధ్యక్షురాలు)అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు బుగ్గ వీటి సరళ, ఉపన్యాసకులు గా ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి బండి పద్మ ,ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలు మెరుగు రమణ, మునుకుంట్ల నాగరత్నం,మాజీ ఉప సర్పంచ్ ఎరదేశి వినోద, అర్థశాస్త్ర ప్రైవేట్ లెక్చరర్ రౌతు శైలజ.పాల్గొన్నారు.బుగ్గవీటి సరళ మాట్లాడుతూ స్త్రీలకు పనికి పురుషునితో సమానంగా వేతనం,సమాన గౌరవం ఇవ్వాలని. స్త్రీని మధ్య యుగలకు నెట్టేందుకు మనువాదం ముందుకొస్తుంది అని మనువాదన్ని, రాజకీయాల్లో మతాని వ్యతిరేకించాలని.పిలుపునిచ్చారు.ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో అధిక సంఖ్యలో శ్రామిక మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

లచ్చగూడెం గ్రామంలో గురజాల హనుమంతరావు గారి నివాసంలో 2025 నూతన సంవత్సర బిఆర్ఎస్ పార్టీ డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షులు శ్రీ పెంట్యాల పుల్లయ్య. కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామయ్య , గురజాల హనుమంతరావు , గడ్డం శ్రీనివాస్ రావు , వేముల నరసయ్య, మర్రి ప్రకాష్ , సిలార్ సాహెబ్ ,పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైరు మృతి పట్ల పలువురు సంతాపం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన బైరు లచ్చయ్య మృతి పట్ల పలువురు సంతాపం తెలియ జేసి నారు. మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి ,సిపిఎం నాయకులు మునుకుంట్ల సుబ్బా రావు, తోటకూరి వెంకట నరసయ్య, రౌతు అప్పారావు, ఆలస్యం రవి,కాంగ్రెస్ నాయ కులు ఎల్లంపల్లి అప్పారావు,ఆలస్యం బసవయ్య,బైరు వెంకటేశ్వర్లు,కాసాని బాల కుమార్ గౌడ్ ,గ్రామస్తులు అనగాని మంగయ్య ,అనగానే ఎల్లయ్య , కందిమల్ల రవి తదితరులున్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు.అనంతరం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌళిగూడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో హనుమత్,శివ,రుక్మిణి విఠళేశ్వర,నంది,నాగ దేవత విగ్రహ ప్రతిష్టాపన,ధ్వజ స్థంభ స్థాపన మహోత్సవం గత మూడు రోజుల నుండి పూజలు, యజ్ఞాలలో కన్నుల పండుగగా జరిగిన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం శ్రీనివాసరెడ్డి,కాసుల బాలరాజు.ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరైన బాన్సు వాడ నియోజకవర్గప్రజా ప్రతినిధులు, నాయకులు భక్తులు.





## బాన్సువాడ డివిజన్ మాల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాల సంఘం తెలంగాణ బాన్స్వాడ డివిజన్ కమిటీని మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాల సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులుగా మిర్జాపూర్ సాయన్న,ప్రధాన కార్యదర్శి పోతురాజు రాజు, ఉపాధ్యక్షులు దడేకర్ సురేష్, గైన శంకర్, కోశాధికారి దండు భూమేష్,జాయింట్ సెక్రెటరీ పుప్పాల సైదయ్య, కాలే సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, గైని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా మిర్జాపూర్ సాయన్న మాట్లాడుతూ ఎస్సీలకు జరుగుతున్న దాడులు, హింస జరిగేతే పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని, మాలలను చైతన్యం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

## శ్రీవారి పుష్కరిలో చక్రస్నానం ఆచరించిన పోచారం దంపతులు, కుటుంబ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం శివారులోని (తిమ్మాపూర్ ) తెలంగాణ తిరుమల దేవస్థానము టీటీడీ నందు జరుగుతున్న శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం చివరిరోజు సందర్భంగా శ్రీవారు పుష్కరీలో చక్రస్నానం మహోత్సవంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి..స్వామి వారిని పుష్కరీ లో చక్ర స్నానం అనంతరం పోచారం శ్రీనివాస రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి పుష్కరీ లో దిగిస్నానంచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంబురెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి తో పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భారీ ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్సవాలలోపాల్గొన్నారు.

## ఘనంగా రామదాస్ భగత్ విగ్రహ ప్రతిష్టపాన

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి





బాన్సవాడ మండలంలోని హన్మాజిపేట గ్రామంలో ఆదివారం నాడు భక్తి భావం వెల్లివిరిసింది. శ్రీ లక్ష్మమ్మ దేవి ఆలయ ప్రాంగణం రామదాస్ భగత్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. లి సిద్ధాపూర్ తండా, కోకల్ దాస్ తాండ , చింతల్ పేట్ తాండా గ్రామాల నాయకులు, కారోబార్లు, తండా పెద్దలు ఈ వేడుకలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల జయజయధ్వానాలతో ఎ రిసరాలు మారుమోగాయి. లి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామదాస్ భగత్ ఆశీస్సులు పొందారు.లి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## టీటీడీ ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్(తిమ్మాపూర్)తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రతేయక పూజలు చేసిన మాజీ శాసనసభ్యులు,బాన్స్వాడ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి.ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండల్ బొమ్మందేపల్లీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుల్గొండ కుమారునీ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు, ఉన్నారు .

## రేపు గ్రూప్- 1 అభ్యర్థుల ప్రొవిజనల్ మార్కుల వివరాలు వెల్లడి

రాష్ట్రంలో 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల్లో అభ్యర్థులు పొందిన అభ్యర్థులు సాధించిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను టిజిపిఎస్సి సోమవారం ప్రకటించనున్నది. గ్రూప్ –1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టిజిపిఎస్సి తుది పరిశీలన కొనసాగిస్తోంది. ముందుగా గ్రూప్ 1 ప్రధాన పరీక్షలలో అభ్యర్థుల మార్కులను వెల్లడించి, ఆ తరువాత అభ్యంతరాలున్న వారి నుంచి రీ కౌంటింగ్‌కు దరఖాస్తులు స్వీకరిస్తుంది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-03-2025
4

# ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలి





- డ్రగ్స్ రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్
- హెూరాహెూరీగా సాగిన పోలీస్ అండ్ ప్రెస్ క్రికెట్ టోర్నమెంట్
- ఒక పరుగు తేడాతో విజయం సాధించిన పోలీస్ జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం చేకూరుతుందని, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పట్టణ ప్రెస్ క్లబ్ సహకారంతో పోలీస్ అండ్ ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా, మ్యాచ్ ఆద్యంతం హెూరాహెూరీగా సాగింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో మొదటగా టాస్ గెలిచిన ప్రెస్ క్లబ్ జట్టు ఫిల్డింగ్ ఎంచుకోగా, పోలీస్ జట్టు బ్యాటింగ్ చేసి, నిర్ణీత 14 ఓవర్లో 111 రన్ లు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రెస్ క్లబ్ జట్టు 110 పరుగులు సాధించడంతో ఒక్క పరుగు తేడాతో ప్రెస్ క్లబ్ జట్టు పరాజయం పాలై, పోలీస్ జట్టు విజయం సాధించింది. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ముప్పు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో యువతను నేర మార్గము నుండి మరల్చడానికి, సత్ప్రవర్తన కలిగిన యువతను తీర్చిదిద్దేందుకు, క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మాదక దవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు యువత, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. అందులో భాగంగానే సమాజ శ్రేయస్సుకు నిరంతకృషి చేస్తున్న పోలీస్, ప్రెస్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల నిరోధానికి ప్రజలు మరింత అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టోర్నమెంట్ ను సైతం సోమవారం నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాలు యువతను జీవితానికి దూరం చేస్తున్నాయని, అవి వ్యక్తినే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేసే ముప్పుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన పోలీసులదే కాకుండా ప్రజలందరి బాధ్యత అని, డ్రగ్స్ రహిత సర్కిల్ గా మందమర్రి సర్కిల్ ను నిలపాలని పిలుపునిచ్చారు. సమాజంలో డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రజలందరూ ముందుకు రావాలన్నారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలతో కుటుంబాలు నాశనం అవుతున్నాయని, యువత చిన్న వయస్సులోనే చెడు వ్యసనాల బారిన పడటంతో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టేందుకు ప్రజలు చైతన్యవంతంగా ముందుకు రావాలని సూచించారు. నేటి క్రికెట్ మ్యాచ్ కు అన్ని విధాలుగా సహకరించిన మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సింగరేణి యాజమాన్యానికి, పోలీస్ సిబ్బంది, మీడియా మిత్రులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మ్యాచ్లో గెలిచిన పోలీస్ జట్టుకు విన్నింగ్ ట్రోఫీని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రన్నర్ గా నిలిచిన ప్రెస్ క్లబ్ జట్టుకు రన్నర్ ట్రోఫీని అందించి, ఇదే క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ జరగబోయే మరిన్ని మ్యాచ్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. మ్యాచ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోపీని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు వి ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

# జైతపూర్ యువతికి నాలుగు ఉద్యోగాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జైతపూర్ కు చెందిన యువతి అకుంఠిత దీక్షతో నాలుగు ఉద్యోగాలు సాధించింది. జైతపూర్ గ్రామానికి చెందిన గోపూరి మంజుల, సాయిరెడ్డిల కూతురు మహిత తాను మంచి చదువులు అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచింది. తల్లి వృత్తిరీత్యా టైలర్, తండ్రి జర్నలిస్ట్ తోపాటు ఫొటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. అమ్మా ,నాన్న,చెల్లి ప్రోత్సాహంతో ఇది సాధ్యమైందని గోపూరి మహిత తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందుగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తాను మొదట పంచాయతీ సెక్రటరీగా ఏఆర్పిక్యాంప్ లో పనిచేసానని తెలిపారు. అనంతరం వీఆర్వోగా నవీపేట్ లో పని చేస్తూ గ్రూప్-4 పరీక్షల్లో జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించానన్నారు, ఆతర్వాత జగిత్యాలలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగాలు సాధించానని, హిస్టరీలో పీహెచ్డీ చేసి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా స్థిరపడాలన్నదే తన టార్గెట్ అని తెలిపారు.

## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అక్రమంగా నిలువ చేసిన నకిలీ పత్తి విత్తనాలను ఆదివారం పట్టుకోవడం జరిగిందని జిల్లాలోని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది, అగ్రికల్చర్ అధికారి సాయి ప్రశాంత్ లు సుర్జాపూర్ గ్రామంలోని లోని బేరి నారాయణ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా నిర్వహించిన 140 కిలోల నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని, వీటి విలువ సుమారు 3,50,000 రూపాయలు ఉంటుందన్నారు. విచారణలో బేర సూర్యనారాయణకు విత్తనాలను వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొండగొర్ల రాజన్న, సురేష్ నుండి తీసుకువచ్చాడని అంగీకరించారని తెలిపారు. ఈమేరకు సూర్జాపూర్ కు చెందిన బేర నారాయణ, వెంకటాపూర్ కు చెందిన కొండగొర్ల రాజన్న, సురేష్ లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నమని, నారాయణ, రాజన్న లను అదుపులోకి తీసుకోగా, సురేష్ పరార్ లో ఉన్నాడని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 1999-2000లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థినీల ఆత్మీయ కలయిక కార్యక్రమం పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏండ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ప్రతి ఒక్కరూ విద్యార్థి జీవితంలో గుర్తుండి పోయే తీపి జ్ఞాపకాలను మధురాను భూతులను గుర్తు చేసుకుంటూ, ఒకర్ని ఆప్యాయంగా పలకరించు కున్నారు. అప్పట్లో వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యా యులను సాదరంగా ఆహ్వానించి, గత స్మృతులను నిమ్మర వేసుకుంటూ, వారిని ఘనంగా సన్మా నించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ గౌడ్, ఎన్ స్వామి, జిగురు ప్రసాద్, ఫక్రుద్దీన్, రమా, జ్యోతి, పూర్వ విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు విస్మరించడం సరికాదు

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





ఆర్థిక సంక్షోభ కుట్రతో సింగరేణి కార్మికుల సమస్యలను విస్మరించడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి గత సంవత్సరం నవంబర్ నెల 28న జరిగిన స్ట్రక్చరల్ సమావేశాల అమలుతో పాటు, సొంతింటి పథకం, పెర్క్ పై ఐటి, మారుపేర్ల అంశాల కొరకు సింగరేణి సిఎండి ఎన్ బలరాం తో ఏర్పాటు చేసిన సిఎండి స్థాయి స్ట్రక్చరల్ సమావేశాలలో యాజమాన్యంతో గుర్తింపు సంఘంకి మధ్య జరిగిన చర్చల్లో, పలు రకాల సమస్యలను గుర్తింపు సంఘం పరిష్కరించాలని కోరగా, యాజమాన్యం నుంచి వచ్చిన సమాధానాలు ఏ మాత్రం సమంజసంగా లేవన్నారు. సింగరేణి సొమ్ములను ఇష్టం వచ్చినట్లు దారా దత్తం చేస్తూ, కార్మికుల సమస్య పరిష్కారానికి మాత్రం ఆర్థిక సంక్షోభాన్ని చూపించడం సరికాదని, దీనిని సిఐటియు గా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన 35 వేల కోట్ల బకాయిలను వసూలు చేయకుండా, సింగరేణి కేవలం వడ్డీ రూపంలో నష్టపోతున్న దానితో పోల్చుకుంటే పెర్క్ పై ఐటి రియంబర్స్మెంట్ సంవత్సరానికి 91 కోట్ల రూపాయలు పెద్ద సమస్య కాదన్నారు. అదేవిధంగా నయా పైసా సైతం ఖర్చు లేకుండా చేయాల్సిన మారుపేర్ల అంశాన్ని సైతం విస్మరించారు తెలిపారు. అందరికీ లాభదాయకంగా ఉండేటువంటి కార్మికుల సొంతింటి పథకాన్ని, ఇలా కార్మికుల సమస్యలన్నింటినీ కమిటీల పేరుతో కాలయాపన చేయడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్ట్రక్చరల్ సమావేశంలో మరోసారి కార్మికులను మోసం చేసిన ఏఐటీయూసీ, యజమాన్యం చేస్తున్న ఈ సమాధానాలపై మాట్లాడకుండా, అనేక సమస్యలపై క్లారిటీ ఇవ్వకుండా, చర్చలు ముగించడాన్ని కార్మికులందరూ ఎలా చూడాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా యాజమాన్యం చేస్తున్నటువంటి దుర్మార్గపు కార్మిక సమస్యల వ్యతిరేక విధానాలపై కొరడా విసరాలని పిలుపునిచ్చారు. ఈకార్యచరణకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సంసిద్ధంగా ఉండాలని, రాజకీయ జోక్యాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికై చేసే కార్యచరణలో కార్మికులందరూ కలిసి, ఉద్యమం చేయడానికి సిఐటియు పూర్తిగా బాధ్యత తీసుకొని, ముందుకు వచ్చి, కార్మికుల సమస్యల పరిష్కరించే దిశలో తమ వంతు బాధ్యతగా మేము సహకరిస్తామని తెలిపారు.

## నూతన గృహప్రవేశ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, ఫ్యూచర్ డ్రీమ్ ఆఫ్ మన బాన్సువాడ ఎమ్మెల్యే, అన్నా అంటే నేనున్నా అంటూ ముందుకు వచ్చే మన బాన్స్వాడ బాద్షా, అన్న డన్అన్నాడంటే శత్రువుల గుండెల్లో బాణం దిగినట్టు ఆదివారం 60 వెహికల్స్ తో భారీ కాన్వాయ్ తో పెద్ద ఎత్తున బీర్కూర్ (తిమ్మాపూర్ )తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఏనుగు రవీందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు, బాన్స్వాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి. కామారెడ్డి జిల్లారైస్ మిల్ అసోసియేషన్ జిల్లఅధ్యక్షులు కందకుర్తి సంతోష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనివారి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సోడా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## బాన్సువాడలో ఘనంగా శ్రీ బంగారు పోచమ్మ బోనాల పండుగ మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పీఎస్ఆర్ బీడీ వర్కర్స్ కాలనీలో కొలువుదీరిన శ్రీ బంగారు పోచమ్మ మందిరం తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీ బంగారు పోచమ్మ బోనాల పండుగ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కాలనీవాసులు భాజా భజంత్రీలతో డీజే ఆటపాటల నడుమ బోనాలు ఎత్తుకొని శ్రీ బంగారు పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యాటను బలిచ్చి, ధూప,దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు, ఇచ్చారు. డీజే భక్తి గీతాలతో, ఆటపాటలతో, అమ్మవారి నినాదాలతో, ఆలయ పరిసర ప్రాంగణం మారుమోగింది. భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు,ఈ కార్యక్రమంలో పి ఎస్ ఆర్ బి డి వర్కర్స్ కాలనీవాసులతోపాటు అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## యధావిధిగా నేడు ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుండి నిర్వహించడం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళి మార్చి 8న ముగియడంతో ప్రజావాణి కార్య క్రమాన్ని యధా తథంగా నిర్వహించడం జరుగు తుందని,ప్రజలు ఈ విషయాన్ని గమనించి, కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను సాధిద్దాం

### సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా నివాలి ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.., భారత విప్లవోద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. కామ్రేడ్ రవన్న సుదీర్ఘకాలం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు, నిరుపేద గిరిజనేతరకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న మార్గదర్శకత్వం అపూర్వమైందన్నారు. రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా మన దేశముందని, భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం, పందా,నిబంధనావలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన నాయకుడన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని ఆశించారని, తద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని కామ్రేడ్ రవన్న సిద్ధాంతికరించారన్నారు. నేడు దేశంలో మనవాద, మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో శ్రామిక, కష్టజీవుల సమైక్య, బలమైన ఉద్యమ నిర్మాణాలు అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఎం. నరేందర్, డి. రాజేశ్వర్, డి. కిషన్, ఆల్గోట్ రవీందర్, జిల్లా కార్మిక నాయకులు బండారి లక్ష్మణ్, జి. శివకుమార్, కిరణ్ కుమార్, చరణ్, ఎస్. శివకుమార్, మాధవి, రవి కిరణ్, సిఎల్సి జిల్లా నాయకులు స్వామి, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-03-2025
5

# సమష్టిగా సింగరేణి ఉన్నతికి కృషి చేద్దాం

- క్రమశిక్షణ, సమయ పాలనతో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలి
- రెండు గనుల్లో ఒక షిఫ్ట్ మొత్తం మహిళ ఉద్యోగులతో నిర్వహణ
- స్ట్రక్చరల్ సమావేశంలో
- సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

## సింగరేణి అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

## గుర్తింపు, ప్రాతనిధ్య, అధికారుల సంఘం నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థను మరింత అగ్రపథంలో నిలపడానికి యాజమాన్యంతోపాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం , అధికారుల సంఘం నాయకులంతా సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో శనివారం సాయత్రం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలతో, అధికారుల సంఘం ప్రతినిధులతో సింగరేణి సిఎండి ఎన్ బలరాం అధ్యక్షతన నిర్వహించిన 37 వ జాయింట్ కన్సల్టేటివ్ సమావేశంలో కంపెనీ భవిష్యత్తుపై పలు కీలక అంశాలను ప్రకటించారు. ఈసందర్భంగా సిఎండి బలరాం మాట్లాడుతూ, ముఖ్యంగా ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంచడంతో ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు తెలంగాణకే పరిమితమై ఉన్న సింగరేణి అనతి కాలంలో జాతీయ స్థాయి కంపెనీగా ఎదగనున్నదని, ముఖ్యంగా విదేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టనున్నదని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా పలు వ్యాపార విస్తరణ చర్యలను చేపడుతుందని, నేడు అధిక డిమాండ్ ఉన్న కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం ప్రముఖ దేశీయ కంపెనీల ఉమ్మడి భాగస్వామ్యంతో లాభదాయక ప్రాజెక్టులను చేపట్టే అవకాశం ఉందన్నారు. దేశీయ అవసరాల రీత్యా 5 వేల మెగావాట్ల సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందని తెలిపారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ వారితో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, సుమారు 26 వేల కోట్ల రూపాయలను దీనికోసం కంపెనీ వెచ్చించనున్నదని వివరించారు. ఇక్కడి నిర్మాణం పూర్తయినట్లైతే సింగరేణికి 5000 కోట్ల రూపాయల వరకూ ఆదాయం చేకూరనున్నదని, తద్వారా 800 కోట్ల రూపాయల లాభాన్ని సింగరేణి అర్జించే అవకాశం ఉందన్నారు. ఈ ప్లాంట్ల నుండి ఉత్పత్తి కానున్న విద్యుత్తు కొనుగోలుకు 25 ఏళ్ల వరకు రాజస్థాన్ సంసిద్ధంగా ఉందని తెలిపారు. సింగరేణి సంస్థ కొత్త గనులపై సైతం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి మరో నెల రోజుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాబోతుంద న్నారు. 2025-26 లో మూడు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించుకోబోతున్నామని వివరించారు. అదేవిధంగా దేశంలో ఇతర చోట్ల లాభదాయకమైన ప్రాజెక్టులను చేపట్టే ఉద్దేశ్యం ఉందని ఇవన్నీ కంపెనీకి బలమైన ఆర్థిక పునాదులు కల్పించడానికేనని స్పష్టం చేశారు. నేటి మన కర్తవ్యం కంపెనీని కాపాడుకోవడం అని, దీని కోసం కార్మిక సంఘాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా సింగరేణి విజయవంతంగా ముందుకు సాగాలంటే కార్మికులు తమ 8 గంటల షిఫ్ట్ సమయంను పూర్తిగా ఉత్పత్తి కోసం వినియోగించాలని, అప్పుడే ఉత్పత్తి వ్యయం తగ్గి, కంపెనీ లాభాల బాటలో నడుస్తుంది తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గతంతో పోలిస్తే సింగరేణి బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందని, సింగరేణి బొగ్గు ధరలు ఇతర అమ్మకందారుల ధరల కన్నా కొంత అధికంగా ఉండటం వల్ల వినియోగదారులు సింగరేణి బొగ్గు కొనడానికి వెనకాడుతున్నారని, ఈ పరిస్థితిలో కంపెనీ ముందుకు సాగాలంటే ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి జనక్ ప్రసాద్, నాయకులు నరసింహారెడ్డి, అధికారుల సంఘం (సీఎంఓఏఐ) అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి నరసింహులు వివిధ సమస్యల పైన తమ సూచనలు, సలహాలు తెలియజేశారు. సంస్థ విస్తరణ, ఉత్పాదకత పెంపుదల వంటి విషయాల్లో తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సింగరేణి ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్య నారాయణ రావు,డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ పి అండ్ పి కె వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఈడీ ఎస్డి ఎం సుభానీ, సిపిపి జిఎం మనోహర్, సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్, పర్సనల్ జిఎం, ఐఆర్, పిఎం కవితా నాయుడు, వివిధ కార్పొరేట్ శాఖల జిఎం లు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణ హరి..

## జర్నలిస్ట్ కుటుంబాలకు ఆరోగ్య రక్షణ

### రాందేవ్ రావు ఆసుపత్రి సేవలు అభినందనీయం..ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వైద్యో నారాయణ హరి అన్న సూక్తిని నిజం చేస్తూ కూకట్ పల్లి రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నాలుగు వందల మంది జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. దయాగ్నస్టిస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. హాస్పటల్ చైర్మన్ కమలాకర్, సీఈఓ యోబు ను రమేష్, అభినందించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను రమేష్‌కి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ఖరీదైనది ఖర్చుతో కూడుకున్నది ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్న అపోహను తొలగిస్తూ కూకట్ పల్లి రాందేవ్ హాస్పటల్ యాజమాన్యం నిరూపించిందన్నారు. పేదవారి దగ్గరనుంచి సామాన్యుడికి కూడా వైద్యం అందుబాటులో ఉండేలా ఆసుపత్రిని నిర్వహిస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు అన్నారు. వేల రూపాయల విలువ చేసే పరీక్షలు చేయటం ఉచితంగా చేయడం యాజమాన్య దాతృత్వానికి ప్రతీకన్నారు కాలంతో పరుగులు పెడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులు నిరంతరం తమ ఆరోగ్య పరిరక్షణలోనూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు వచ్చిన తర్వాత తీసుకునే చర్యల కంటే ముందు జాగ్రత్తగా ఉండడం మంచిదని రమేష్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు..

# రాందేవ్ రావు ఆసుపత్రి

## సమాజ సేవలో మరో ముందడుగు...

### రాందేవ్ రావు ఆసుపత్రి లో జర్నలిస్ట్ లకు మెగా వైద్య శిబిరం

### జర్నలిస్ట్ ల కుటుంబాలకు ఆరోగ్య రక్షణ..

### రాందేవ్ రావు ఆసుపత్రి సేవలు అభినందనీయం.. ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

సమాజం లో నిజాన్ని నిర్భయంగా ప్రకటించే విలేకరు ల సోదరులకు, వారి కుటుంబాలకు సమాజం లో అన్ని వర్గాలని ఆరోగ్యావంతం గా చేయటం లో రాందేవ్ రావు ఆసుపత్రి మరో ముందడుగు, విలేకరుల సోదరులకు మరియు వారి కుటుంబాలకు ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు ను ఆత్మీయులు రాందేవ్ రావు ఆసుపత్రి గడిచిన 3 దశబ్దల నుండి రాందేవ్రావు ఆసుపత్రి కి వారి సహాయ సహకారాలను నిరంతరం రాందేవ్ రావు ఆసుపత్రి కి ఆపదవేళలో కూడా వారి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఈ క్యాంపు ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంపు ను ముఖ్య అతిధి, రాందేవ్ రావు ఆసుపత్రికి కి నిరంతరం తన సహాయ సహకారం అందిస్తున్న మన ప్రియతమ నాయకులు అరికపూడి గాంధీ, ఈ క్యాంపు లో అత్యంత ప్రతిస్టాత్మకమైన శరీర అన్ని భాగలలో సర్వేంద్రియణం నయనం ప్రధానం అనే కంటి పరీక్షలు, కంటికి సంభందించిన అన్ని రకాల విభాగలను వారి స్వాహస్థలతో ప్రారంభించారు. కుద్బుల్లాపూర్ ఏమ్మెల్యే కేపి వివేకానంద ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న రాందేవ్రావు ఆసుపత్రి మరింతమంది పేద ప్రజలకు ఉపయోగ పడాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, రాందేవ్ రావు ఆసుపత్రి మిత్రులు డయాబెటిక్ నీవురోపతీ, ఫుట్ హెల్త్ కేర్ పొడియటరీ, ముకలయొక్క సాంద్రతను కనుకొనే న్యూట్రిషన్ విభాగాన్ని బండి రమేష్ స్వాహస్తాలతో ప్రారంభించారు. మరో ముఖ్య అతిధి ముఖ్య నాయకులు, రాందేవ్ రావు ఆసుపత్రి సహాయ సహకారం అందిస్తున్న మాధవరం కాంతారావు డిపార్ట్మెంట్ అఫ్ లేబరటరీ మెడిసిన్ ని ప్రారంభించారు. మరో ముఖ్య అతిధి విరహత్ అలీ, హైదరాబాద్ ప్రెసిడెంట్ టియూడబ్ల్యూజె గ్యాస్ట్రో ఎంటరలజీ, ఫైబ్రొస్కాన్ ని ప్రారంభించారు గొట్టిముక్కల వెంకట్ రావ్, ఈ క్యాంపు లో జరుగుతున్న పరీక్షల గురించి ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు ని అడిగి తెలుసుకున్నారు. కూకట్పల్లి బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావ్, శుభాకాంక్షలు అందించారు. ఈ క్యాంపు విక్రందేవ్ రావు, మీరా రావ్ ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్, ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ క్యాంపు కి మరో ముఖ్య ఆకర్షణ ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ శ్రీ లక్ష్మి కమలాకర్, క్యాంపు ని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు.

# డెంటల్ క్లినిక్‌ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీతో

## కలిసి ప్రారంభించిన ఇంచార్జి బండి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

డాక్టర్ గొట్టిపాటి ప్రభు శేఖర్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి వివేకానంద నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ క్లినిక్ ను శేరిలింగంపల్లి శాసనసభ్యుడు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీతో కలిసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా రోగనిర్ధారణ వాటి చికిత్స సులువు అవుతుందన్నారు. వైద్యం ఖరీదైన వ్యవహారంలా కాకుండా సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేలా డాక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి నిర్వహకుడు ప్రభువు శేఖర్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో ప్రధానంగా డెంటల్ హెయిర్ చర్మ సంబంధ వ్యాధులకు చికిత్స నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బాబురావు డాక్టర్లు సాహితీ, చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

ఏరా ఎలాగున్నావ్ ఎన్నాళ్ళు అయిందో మిమ్మల్ని చూసి ఏం చేస్తున్నావ్ ఇంట్లో అందరూ బాగున్నారా అంటూ ఒకప్పుడు బాల్య స్నేహితులు 25 సంవత్సరాల అనంతరం కలుసుకున్నారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూరు తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో. ఆదివారం విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో శ్రీ విద్యా భారతి పాఠశాలలో చదివిన 1998-1999 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసుకోవడంతో కరచాలనలో కౌగిలింతలతో నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన ఆ మధుర క్షణాలను ఆనందంగా గడిపారు. ఏదో తెలియని ఆనందం వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు జీవిత పోరాటంలో పాఠశాల విడిచిన అనంతరం తాము ఈ ఉన్నత స్థితికి కారణం ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు వారి సూచనలు పాటించడం వల్ల తాము ఈ స్థితికి చేరుకున్నామని తెలిపారు. 25 సంవత్సరాలు తర్వాత మిత్ర బృందం ఒక దగ్గరకు చేరుకొని తమ వయసు హోదాలను మరిచి ఆనాడు చేసిన చిలిపి పనులను నెమరేసుకుంటూ గురువుల దండనలను వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఉన్నత స్థితికి ఎదుగుడానికి ఉపాధ్యాయులు అందించిన చదువు క్రమశిక్షణ అని తెలిపారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పట్టుదల ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్. సిహెచ్ కృష్ణయ్య . ప్రధానోపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్. . తాళ్ల పెల్లి సోమన్న. . కోట వెంకట గోపాల్ బ్రహ్మచారి. గుండ గాని రాములు గౌడ్. తుమ్మ బాబు. పాలకుర్తి ఎల్లయ్య. చిత్తలూరి రవీందర్. సుదగాని మల్లేష్ పూర్వ విద్యార్థులు పొదిల సాయిబాబా. ఆలకుంట్ల గోపి. బండారు వినయ్. గుండాల సైదులు. బొంకూరు శ్రీనివాస్. పరశురాములు. జి శ్రీనివాస్. ప్రవీణు. సుమన్. సంధ్య రేఖ. సంధ్యారాణి. సకినాల భవాని. తల్లాడ రాజు. రజిత. జగదీష్. సందు రామ్మూర్తి. సుంకరి లింగయ్య. ఎనగందుల మధు. వరికుప్పల రాజేష్. దోసపాటి సుమన్. తదితరులు పాల్గొన్నారు.



# కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పార్కింగ్ చేసి ఉన్న వేగనార్ కారు యొక్క అద్దాలను ఆదివారం కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెద్దబీరవల్లి గ్రామంలో దైవ సేవకుడు వాకదాని పుల్లారావు (దేవరాజ్ )బీసీ కాలనీ లో చర్చి ముందు కారు పెట్టి ఆదివారం కావడంతో సంఘస్తులతో కలిసి ప్రార్థనలో నిమగ్నమయ్యారు,ప్రార్థన పూర్తి చేసుకున్న తరువాత కారు వద్దకు వచ్చి చూడగానే కారు యొక్క వెనక భాగంలో ఉన్న అద్దం పూర్తిగా పగలగొట్టనట్లు గమనించారు, కారు అద్దాలు కక్షపూరితంగా దుండగులు ఉద్దేశపూర్వకంగానే రాళ్లతోని కర్రలతోని పగలగొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అద్దం విలువ సుమారు 40 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు,ఈ విధమైనటువంటి దాడులను సహించేది లేదని,ఇలాంటి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పుల్లారావు తెలిపారు,ఘటనపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సంఘస్తులు డిమాండ్ చేశారు.

# నేటి నుంచి సోలార్ విద్యుత్ లబ్ధిదారుల ఎంపిక సర్వే

## వినియోగదారులు సద్వినియోగం చేసుకోగలరు

## విద్యుత్ శాఖ ఏఈ మనోహర్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండలంలోని 22 గ్రామాలలోని గృహ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరికీ సోలార్ విద్యుత్ అందించే క్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి గ్రామంలోనూ లబ్ధిదారుల ఎంపికపై సర్వే నిర్వహిస్తున్నది. ఈ లబ్ధిదారుల సర్వే ఎంపిక కార్యక్రమం బుధవారం వరకు కొనసాగనున్నది. అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించి, మీ వివరాలతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని బోనకల్ మండల విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ తెలియజేశారు

# మరీదు మాధవి పార్థివ దేహానికి

## నివాళులర్పించిన తెదేపా నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని అల్ల పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త మరీదు మాధవి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాధవి మృత దేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.. నివాళులర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు బరకయ్య, గ్రామ కార్యదర్శి తాళ్లూరి కోటేశ్వరరావు, రైతు విభాగం బొమ్మగాని సాంబయ్య, తాళ్లూరి పిచ్చయ్య,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# రిసెప్షన్‌లో పాల్గొన్న

## పద్మశాలి యువసేన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం సమన్ నేత

బోరబండ కు చెందినటువంటి బండ యాదగిరి రమ దంపతుల కుమారుడు సాయి ప్రసాద్ - మౌనిక రిసెప్షన్ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన యువజన సంఘం అధ్యక్షులు టైమ్స్ అఫ్ వార్త రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-03-2025


# కవితపై వ్యతిరేకతతో,మోడీ ముఖం చూసి అరవింద్‌కు ఓటు వేశారు

- గత 6 సంవత్సరాలుగా అరవింద్ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ చేశారో స్వేత పత్రం విడుదల చేయాలి
- అరవింద్ నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ కోసం ఎందుకు ప్రయత్నం చేయడం లేదు...?
- అరవింద్ హయాంలో మామిడిపల్లి, మాధవ్ నగర్ రైల్వే బ్రిడ్జి పనులు నత్తనడకన జరుగుతున్నాయి
- ఎమ్మెల్సీలు గెలవగానే వాపును చూసి బలుపు లాగా అరవింద్ భావిస్తున్నాడు
- కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడం ఆలస్యం కారణంగానే ఎమ్మెల్సీ ఫలితాలు తారుమారు అయ్యాయి
- ఆరోపణలు చేసే ముందు అందులో పస ఉందో లేదో చూసుకోవాలి.. అరవింద్ కు వార్నింగ్
- విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ధర్మపురి అరవింద్ మొదటిసారి ఎంపీగా పోటీ చేసిన సందర్భంలో అప్పట్లో కవితపై ఉన్న వ్యతిరేకతతో, రెండవసారి నరేంద్ర మోడీ ముఖం చూసి ప్రజలు అరవిందుకు ఓట్లు వేశారు తప్ప వ్యక్తిగతంగా తనకు ఎటువంటి ఇమేజ్ లేదని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కాంగ్రెస్ పార్టీపై, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని, అరవింద్ ఎంపీగా గెలవడమే ఆయన అదృష్టమని, మొదటిసారి ఎంపీగా కవిత మీద ఉన్న వ్యతిరేకతతో ప్రజలు ఓట్లు వేశారని, రెండవసారి ఎంపీగా మోడీ మొఖం చూసి ఓట్లు వేశారు తప్ప అరవింద్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ రోజు కూడా అరవింద్ పోలింగ్ స్టేషన్లోకి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడని, ఎందుకంటే అరవింద్ ముఖం చూస్తే ఓట్లు వేసేవారు కూడా బిజెపికి వెయ్యరు అనే భయం అరవింద్ లో ఉందని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నీటీ ఎద్దడి తీర్చే విధంగా గుత్ప, అల్లి సాగర్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకువచ్చి తాగునీటి సమస్యతో పాటు వేల ఎకరాలకు సాగునీరు అందించిన గొప్ప వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని,మెడికల్ కళాశాల గాని, తెలంగాణ యూనివర్సిటీ గాని తీసుకువచ్చింది సుదర్శన్ రెడ్డి అని గుర్తు చేశారు. అలాంటి గొప్ప వ్యక్తి పై మాట్లాడే అర్హత, హక్కు అరవింద్ కు లేదని హెచ్చరించారు. గడిచిన ఆరు సంవత్సరాలలో ఎంపీగా అరవింద్ ఏ కార్యక్రమానికి భూమి పూజ చేశాడో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చే విధంగా అరవింద్ ఎందుకు ప్రయత్నం చేయడం లేదు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధిని మరుగునపరిచే విధంగా అబద్ధపు మాటలు మాట్లాడితే ఉరుకునేది లేదని, అరవింద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుల పై మాట్లాడే ముందు తను చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అరవింద్ ఎంపీగా మామిడిపల్లి రైల్వే పై ఓవర్ బ్రిడ్జ్, మాధవ్ నగర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ, అర్సపల్లి రైల్వే ఫ్లైఓవర్ గానీ పూర్తి అయ్యే విధంగా కృషి చేయకుండా నత్త నడకన పనులు జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి మూడు రైల్వే ఫ్లైఓవర్ పనులు వేగంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో, ఎన్ని రైల్వే లైన్లు తీసుకువచ్చారో, ఎన్ని ఎక్స్టెన్షన్ రైలు తీసుకువచ్చారో అరవింద్ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు చేసే ముందు అందులో పస ఉందా లేదో చూసుకోవాలని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపికి, ఎంఐఎం కి మధ్య పోటీ ఉంటుంది అని అరవింద్ చెప్పడం హాస్యస్పదమని, రెండు ఎమ్మెల్సీలు గెలవగానే వాపుని చూసి బలుపు అనుకుంటున్న అరవింద్ కేవలం ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు అనేది కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించటం ఆలస్యం వల్ల జరిగిందని ఆయన స్పష్టత ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కచ్చితంగా నిజాంబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని, గడిచిన కార్పొరేషన్ ఎన్నికల్లో బైంసాలో మత అల్లర్లు సృష్టించి వాటిని నిజామాబాద్ లో ప్రచారం చేసి మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి 28 సీట్లు గెలవడం జరిగింది కానీ వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ నగరంలో జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, సాకినల శివ కుమార్, జగడం సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగస్తులను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహిళలు గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బౌరోజు ఉపేందర్, వల్లాల ఖాజా, సందీప్, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)..



చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టు, ఔటర్, ఇన్నర్ రింగురోడ్డులకు భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ, ప్రజలకు ఉత్తమ సేవల అందిస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యం లో రెవెన్యూ సంఘాల నేతలు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇచ్చిన ప్రతీ హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

## జనసేన ఆఫీస్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

### వీర మహిళలను సత్కరించిన జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి





కూకట్ పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగ కెపిహెచ్ బి కాలనీ 5వ ఫేస్ జనసేన ఆఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగ వీర మహిళలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమమునకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు , టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక , ప్రత్యేక అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి, సంపత్ నాయక్, వీర మహిళ శిరీష , హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రిక విచ్చేసి వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ , మహేందర్ రెడ్డి ఇరువురు యావత్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి ,ముంతాజ్ , స్వప్న , శిరీష , గాలి అనిత , వెంకట లక్ష్మి , మల్లేశ్వరి ,ద్రాక్షయని, పుష్పలత, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఆల్విన్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

### పారిశుధ్య మహిళా కార్మికుల కాళ్ళు కడిగిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ టూ ఏం ఎల్ ఎన్ గార్డెన్స్ లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది. ముఖ్యాతిథులుగా శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ, ఎంబిసి అభివృద్ధి సంస్థ చైర్మన్ జెరిపేటి జైపాల్, వియాట్రిస్ భారత సి.ఎస్.ఆర్, పరిపాలనా సేవల అధిపతి మిషెల్ డొమినిక, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యం రోడ్లు ఉడుస్తూ పారిశుధ్య పనులు చేస్తున్న మహిళా కార్మికులను గౌరవిస్తూ కార్పొరేటర్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి వారి కాళ్ళు కడిగి వారిని గౌరవించడం జరిగింది. పారిశుధ్య కార్మికులు డాక్టర్లు, ఉపాధ్యాయులు, పొదుపు సంఘాల సభ్యులు మొదలగు రంగాలలో సేవలందిస్తున్న మహిళలను గౌరవిస్తూ సన్మానించి, మహిళలందరికి బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటు, భార్యగా బాగోగులు చూస్తు, దాసిలా పనిచేస్తు కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివందనాలు తెలియచేసారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు.. వారందరిని స్మరించుకుంటూ స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు...

# రెచ్చిపోతున్న మొరం మాఫియా..

### సెలవు రోజుల్లో మొరం తరలింపు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





యేళ్లతరబడి ప్రకృతి సంపదగా నిలిచిన గుట్టలు, కొండలు రాత్రికి రాత్రే హరించుకు పోతున్నాయి. మొరం మాఫియా, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కనుసన్నల్లో గుట్టలు, కొండలను తవ్వేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరిట ముసుగు కప్పి మొరం దందాకు దర్జాగా తెరలేపు తున్నారు. ప్రకృతి సంపద హరించుకు పోతున్నా.. ప్రశ్నించాల్సిన అధికారులు, అడ్డుకో వాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తోంది. గుట్టల మాయం వెనక రెవెన్యూ అధికారుల పాత్ర కీలకంగా మారింది.రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా గుట్టలను తవ్వేస్తున్నారు. పనిదినాలు, సెలవుదినాలు అనే తేడా లేకుండా మొరం తవ్వకాలు జరుపుతూ రవాణా చేస్తున్నారు.ఎడపల్లి మం డలంలోని ఠాణాకలాన్ గ్రామశివారులో మొరం దందా కొన సాగుతుంది. మొరం తరలింపు మాత్రం ఆదివారాల్లో నిషేధం. ఈక్రమంలో గత ఆదివారాల్లో సైతం మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈమొరం తవ్వకాలు అలీసాగర్ రిజర్వాయర్ వద్ద కొనసాగడం కొసమెరుపు.అలీసాగర్ రిజర్వాయర్ కు కట్ట వలె ఉన్న గుట్టనుండి మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ఇలా తవ్వకాలు చేపడుతూ ఉంటే చివరికి గుట్టమొతం మాయమై రిజర్వాయర్ పరిస్థితి అగమ్యగొచారంగా మారే పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై తహసీల్దార్ ను, ఆర్ఐని,రెవెన్యూ సిబ్బందిని వివరణ కోరేందుకు ఫోన్ లో సంప్రదించగా అందుబాటులో లేకుండా పోయారు. అయితే ఇదంతా సంబంధిత అధికారులు అండదం డలతోనే పలువురు పేర్కొంటున్నారు.

## చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా

(మొదటి పేజీ తరువాయి)..



రోహిత్ దంచికొట్టగా.. : ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (76) దంచికొట్టాడు. పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టిన రోహిత్ శర్మ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 41 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ (31, 50 బంతుల్లో 1 సిక్స్) రోహిత్‌కు చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి వికెట్‌కు భారత్‌కు 105 పరుగులు జోడించింది. ఇక కివీస్‌కు కష్టమే అనుకున్న తరుణంలో వరుస వికెట్లు భారత్‌ను ఒత్తిడిలో పడేశాయి. విరాట్ కోహ్లి (1), శుభ్‌మన్, రోహిత్ శర్మలు 17 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు. ఆదుకున్న శ్రేయస్ : కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (48) మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన అయ్యర్.. భారత్‌ను గట్టెక్కించాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన అయ్యర్ 62 బంతుల్లో 48 పరుగులు చేశాడు. అర్ధ సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రవీంద్ర జడేజా (9 నాటౌట్, 6 బంతుల్లో 1 ఫోర్) లాంఛనం ముగించారు. కివీస్ స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్, రచిన్‌లు మెరిసినా.. కీలక పేసర్ మాట్ హెన్రీ లేకపోవటంతో భారత్‌పై ఒత్తిడి పెంచలేకపోయారు. 49 ఓవర్లలోనే 254 పరుగులు చేసిన భారత్ మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.

స్పిన్ మాయ : తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను భారత్ స్పిన్‌తో ఆడుకుంది. మిడిల్ (11-40) ఓవర్లలో ఏకంగా 30 ఓవర్ల పాటు స్పిన్నర్లను ప్రయోగించిన రోహిత్ శర్మ.. కివీస్ బ్యాటర్లకు ముకుతాడు వేశాడు. 180 బంతుల్లో 4 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ 104 పరుగులే చేసింది. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలు పిచ్ నుంచి లభించిన టర్న్‌తో బ్యాటర్లను తిప్పేశారు. కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో సెమీస్ సెంచరీ హీరోలు రచిన్ రవీంద్ర (37), కేన్ విలియమ్సన్ (11)ను అవుట్ చేసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుణ్ పవర్ ప్లేలో విల్ యంగ్ (15), మిడిల్‌లో గ్లెన్ ఫిలిప్స్ (34)ను సాగనంపాడు. జడేజా సైతం లేథమ్ (14)ను మాయలో పడేశాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన చేసి కివీస్‌ను కట్టడి చేశారు.

## బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర


(మొదటి పేజీ తరువాయి)..

రూ.లక్షవరకు చేనేత రుణాలు మాఫీ : ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. చేనేత కార్మికులకు చెందిన రూ. 33కోట్ల రుణాలను మాఫీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదివారం (జీవో నెంబర్ 56) ఉత్తర్వులు జారీ చేశారు. 2017 ఏప్రిల్ 1నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణ బకాయిలను మాఫీ చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫలితంగా రాష్ట్రంలోని 259 చేనేత సహకార సంఘాల సభ్యులకు లబ్ది చేకూరనుంది.

## అజ్మీర మోతి పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్





మండల పరిధిలోని రావినూతల గ్రామ సిపిఎం సానుభూతి పరురాలు, మాజీ వార్డు నెంబర్ అజ్మీర మోతి ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈమెకు, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అజ్మీర మోతి పార్థివ దేహానికి సిపిఎం పార్టీ నాయకులు ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు, గుగులోతుపంతు,మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్, శాఖ కార్యదర్శిలు డాక్టర్ గోపి, మంద వీరభద్రం, గండు సైదులు, పార్టీ నాయకులు, వెంకటేశ్వర్లు, ఎస్.కె అఫ్జల్, లావూరి హుస్సేన్, భూక్య కృష్ణ, ఎరగాని కోటప్ప, అజ్మీర బాబులు, అజ్మీర లోక్య నివాళులర్పించారు.

## అభ్యర్థులు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.

